ప్రజాశక్తి



మంగళవారం 26 ఆగస్టు 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

స్మార్ట్ స్ట్రీట్ బజారు పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాజెక్టు నిర్మాణ పనులను కమిషనర్ వై.ఓ నందన్ తనిఖీ చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం రంగనాయకులపేట పినాకిని పార్కును కమిషనర్ సందర్శించి పార్కులో అవసరమైన అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. మినీ బైపాస్ ప్రాంతంలో రోడ్డును ఆక్రమిస్తూ నిర్మిస్తున్న నర్సరీ, వినాయక విగ్రహాల నిర్మాణదారులతో కమిషనర్ మాట్లాడి ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఇ రామ్ మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్

కపాడి పాళెంలో గంజాయి అమ్మితే ఖబడ్దార్..

- నలుగురు నిందితులు అరెస్టు
-6 కేజీల 350 గ్రాముల గంజాయి, ఆటో సీజ్

మాట్లాడుతున్న సిఐ దశరథరామారావు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి అమ్మినా.. కొనుగోలు చేసినా.. ఈ రెండింటికి సహకరించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ జి.దశరథ రామారావు హెచ్చరించారు. సోమవారం సంతపేట పోలీస్ స్టేషన్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఎస్‌పి సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి పి.సింధుప్రియ సూచనల మేరకు సంతపేట పోలీసు పరిధిలోని కపాడి పాళెం ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో కపాడి పాళెం , రాయపువీధి ప్రాంతంలో గంజాయి ప్యాకెట్లను అక్రమంగా విక్రయించేందుకు సిద్దంగా ఉన్న షేక్ సుభాని, షేక్ సిరాజ్, కొండ్ర జ్యోతి, షేక్ మీర అను నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. అప్పటికే గంజాయి విక్రయించగా వారి వద్ద ఉన్న రూ.22 వేల 500 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులను, వారి వద్ద ఉన్న 6 కేజీల350 గ్రాముల గంజాయిని, తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఆటోను సీజ్ చేసి కోర్టుకు అందజేశామన్నారు. నిందితులైన షేక్ సుభాని, షేక్ సిరాజ్‌లు ఇద్దరు భార్యా భర్తలని, వీరు ఇద్దరు నేరచరిత్ర కలిగిన వారుగా గుర్తించామన్నారు. గతంలో గంజాయి కేసుల్లో షేక్ సుభాని 5 సార్లు, షేక్ సిరాజ్‌పై 8 సార్లు పోలీసులు అరెస్టు చేయగా జైలు జీవితం గడిపిన వారే అన్నారు. షేక్ సుభానిపై పిడి యాక్టు సైతం అమలు చేస్తున్నామన్నారు. నిందితులను పోలీసులు విచారించగా మరోక వ్యక్తి వద్ద నుంచి గంజాయి తక్కువ నగదుకు కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకెట్లు తయారు చేసి ఎక్కువ నగదుకు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. నిందితులకు గంజాయి అందజేసిన ఐదవ వ్యక్తిని అదుపులోకి తీసుకొనేందుకు పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారని, వీలైన త్వరలో ఆ వ్యక్తిని అరెస్టు చేసి అసలు గంజాయి ఏ ప్రాంతం నుంచి, ఎవరి నుంచి నగరానికి తీసుకొస్తున్నారో గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులను అదుపులోకి తీసుకోవడం, గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభను కనపరిచిన సిఐ, ఎస్ఐ జి.బాలక్రిష్ణ, ఏఎస్ఐ జి.శ్రీహరి, హెడ్ కానిస్టేబుల్ జి.సుబ్బారావు, పోలీసు కానిస్టేబుల్ ఎస్ కె అల్లాబక్షు, ఎస్.సురేంద్ర బాబు, జి.గోపి, శ్రీకాంత్, మహిళా కానిస్టేబుల్ పి.కుమారి, సిహెచ్ అనుషలను ఎస్‌పి అభినందించారన్నారు.

మాకు న్యాయం చేయండి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఓ ప్రయివేటు కంపెనీలో తాను ఉద్యోగిని, తన వద్ద సుమారు లక్షల్లో డిపాజిట్ చేయించుకుని తనను మోసం చేశారని, బాధితుడు సుబ్బరాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో ఆ కంపెనీలో పదిమంది బాధితులమని, తమ వద్ద సుమారు కోటి రూపాయలకు పైబడి డిపాజిట్లను చేయించుకున్నట్లు తెలిపారు. ఆ కంపెనీ నెల్లూరు, హైదరాబాద్ లో బ్రాంచ్ లు ఉన్నాయని, పుస్తకాలు పలు యూనివర్సిటీలకు, కళాశాలలకు పంపిణీ చేస్తామని తమను నమ్మ బలికారన్నారు. తమ వద్ద అగ్రిమెంట్ చేయించుకున్నారని తెలిపారు. కాలక్రమేణ నెల్లూరు, హైదరాబాదులో ఆ కంపెనీ ఎత్తివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై అధికారులు విచారణ జరిపి, తమకు రావాల్సిన నగదు వచ్చే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బాధితులు ఎస్ కె హసీనా, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కరేడు రైతులకు అండగా నిలబడని

ఎంపి, ఎంఎల్‌ఎలు రాజీనామా చేయాలి

ప్రజాశక్తి-ఉలవపాడు

బలవంతం భూసేకరణ లో భాగంగా కరేడు రైతులకు అండగా నిలబడని ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావులు వెంటనే రాజీనామా చేయాలని కరేడు రైతు ఉద్యమ నాయకుడు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ రైతు ప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎంపీని కలిసి వినతిపత్రం సమర్పించిన ఎలాంటి ప్రయోజనమూ లేకుండా పోయిందన్నారు. తమ పదవులు కాపాడుకో వడానికి వ్యాపారాలను రక్షించుకోవడం కోసంగా ఎంపి వ్యవహరిస్తున్నారు తప్ప రైతులపై ఏమాత్రము ప్రేమ లేదని అర్థం చేసుకున్నామన్నారు. ఇలాంటి రాజకీయ నాయకులను నమ్మితే ఓట్లు వేస్తే ప్రజల బాధలు పట్టించుకోకుండా పార్టీ అధినాయకుడు వద్ద రైతుల ఆవేదనను చెప్పకుండా మౌనంగా ఉండటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బిపిసిఎల్, ఇండో సోలార్ పరిశ్రమల కోసం వేల ఎకరాలను కేటాయిస్తున్న సందర్భంగా ఇందులో ఎంపి వాటా ఎంత అని ప్రశ్నించారు. స్థానిక శాసనసభ్యులు నాగేశ్వరరావు గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేయకుండా తమ పార్టీ కార్యకర్తలు కొంతమందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని పార్టీ అధిష్టానానికి తప్పుడు నివేదికలు సమర్పిస్తున్నారన్నారు. రైతుల ఆవేదన అర్థం చేసుకోకుండా వ్యవహరిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతులం దరూ పాల్గొని ఈనెల 30 తేదీ లోపు పోలీసు వారు విధించిన ఆంక్షలు ఎత్తివేయకపోతే శాంతియుతంగా కరేడు నుండి కలెక్టరేట్ వరకు శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించాల్సి వస్తుందని, రైతులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న జేపీసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆనంద్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ డిఆర్‌వో హుస్సేన్‌సాహెబ్, జెడ్‌పి సిఇఒ మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పజా సమస్యల పరిష్కార విషయంలో సంబంధిత శాఖలు అలసత్వం వహించకూడదని తెలిపారు. ఎప్పటికప్పుడు ఆడిట్ నిర్వహించాలని అదేవిధంగా వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. సమస్యల పరిష్కార విషయంలో అల సత్వం వహించిన శాఖలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 426 అర్జీలను ప్రజలు అందజేశారు.

29న జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ, కళాశాల వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించబడును. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవి కుమార్ , ఏపీఎస్ ఎస్డిసి కోఆర్డినేటర్ ఇమ్రాజ్ తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ తదితర కోర్సులు పూర్తిచేసిన కందుకూరు పరిసర ప్రాంత నిరుద్యోగులు సుమారు 15 ప్రఖ్యాతిగాంచిన కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా ను వినియోగించుకోవాలని వారు కోరారు. ఇతర వివరాల కోసం ఈ నంబర్లకి కాల్ చేయొచ్చునని తెలియజేశారు. ఏపీ ఎస్ ఎస్ డి సి ప్రతినిధులు జాబ్ మేళా పోస్టర్ ను సోమవారం విడుదల చేశారు.

అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి -ఉలవపాడు

మండల పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా శాంతిభద్రత సామరస్యంతో జరుపుకోవాలని ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ తెలిపారు. మండపాలు ఏర్పాటుకు పోలీస్, పంచాయతీ,విద్యుత్ శాఖ వారి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని రాత్రి 10 గంటల తరువాత మైక్ వినియోగం నిషేధం అన్నారు. ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. మద్యం సేవించి అశ్లీయ నృత్యాలు, పాటలు నిషేధమన్నారు. నిమజ్జనం సమయంలో పోలీసువారి కి సహకరించాలన్నారు. మండప కమిటీ సభ్యులు పోలీస్ యాప్ లో నమోదు చేసి ఆన్ లైన్ అనుమతి పొందాలన్నారు. విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండాలని చిన్నారులు, మహిళలు, వృద్ధులు భద్రతగా పాటించాలన్నారు. పోలీసు వారి ఇచ్చిన సూచనలు పాటించాలని ఉల్లంఘించిన వారిపై కఠిన శిక్షలు విధిస్తామని పేర్కొన్నారు.

బాల్య వివాహాలను నివారించాలి

ప్రజాశక్తి-కందుకూరు: జనార్ధన కాలనీ గిరిజన ప్రాంత ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహలను నివారించాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ అధికారిని డాక్టర్ కారుణ్య మాట్లాడుతూ చిన్న వయసులోనే పెళ్లిళ్ల చేసుకుంటే ఇబ్బందుల తోపాటు ఆరోగ్య సమస్యలు కూడా ఎన్నో వస్తాయన్నారు. అందుకని చిన్న వయసులో గర్భం దాల్చిన వారికి సూచనలు ఇచ్చారు.సీనియర్ అడ్వకేట్ పి. కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నిటిని ఉపయోగించుకుంటే ఖర్చు లేకుండా విద్య, వైద్యాన్ని ఉపయోగించు కోవచ్చన్నారు. గర్భిణులకు,బాలలకు ఎంతో ఉపయోగకరమైన పథకాలను, పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నట్లు సూపర్వైజర్ షకీలా తెలిపారు.లాయర్ జె. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు పొంది ఉండాలన్నారు.కార్యక్రమంలో లాయర్ ఎం మనోహర్, కోర్టు పారా లీగల్ వలంటరీ కలవకూరి హరిబాబు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగుండాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమేష్ తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్‌నకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బాషా మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచుకోవాలని సూచించారు. స్కూల్ హెచ్ఎం నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలన్నారు. బ్యాంకులు అందించే బీమా పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సనల్ అశోక్, శ్రీను, ట్రైనర్లు అనిల్, మీరా మొహిద్దిన మాట్లాడారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-కందుకూరు: కోవూరు రోడ్డులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు కందుకూరు పట్టణ ఎస్ఐ శివ నాగరాజు తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 12,250 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పట్టుకున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

పింఛన్లు తొలగించడం అన్యాయం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: వికలాంగుల పెన్షన్లను తొలగింపునకు నిరసనగా సోమవారం వైసిపి ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులు కలెక్టరేట్ ఆవరణలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని వైసిపి వికలాంగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల నాగేంద్ర డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పట్ల ఓటమి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. సమస్యలను పరిష్కరించకుండా కూటమి ప్రభుత్వం ఒక్క లక్ష 80 వేల మంది వికలాంగుల పెన్షన్లను తొలగించి వారి బతుకులను రోడ్డుపాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రజకవృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం నాయకులు ధర్నా చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేరేళ్ల శ్రీనివాసులు, రేకులగుంట అంకయ్యలు మాట్లాడుతూ రజకుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రజకవృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకోట వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఓడూరు వెంకటకృష్ణయ్య, చేతి వత్తిదారుల సంఘం సమన్వయ కమిటీ కన్వీనర్ కటికాలవెంకటేశ్వర్లు, వడ్డెర వతిదారుల సంఘం రాష్ట్ర కార్యదరిశ గుంజి దయాకర్, జిల్లా కమిటీ సభ్యులు దేవరకొండ వెంకటేశ్వర్లు,కోమటిగుంట్ల కృష్ణ, అల్లూరయ్య, మహేష్, పద్మమ్మ, మస్తానయ్య, గురుమూర్తి, ఆదిలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే ఎస్‌సి వర్గీకరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టం అమలు, రాజకీయ కుట్రని, నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్ అండ్ మాల మహానాడు నిర్వాహకులు డాక్టర్ ఆర్ఎస్.రత్నాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వర్గీకరణ చట్టంతో తమ ఐక్యతకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. వర్గీకరణ పై తాము తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ పేరుతో కేవలం ఎంగిలి మెతుకులను, ప్రభుత్వం ఇస్తుందని ఎద్దేవా చేశారు. ఎస్సీల అభివృద్ధికి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఎస్సీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉలవపాటి సీనయ్య, దాసరి చిట్టిబాబు, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్ వ్యవహారంపై స్పందించండి..

ప్రజాశక్తి-నెల్లూరు : ఇటీవల కాలంలో ఫుడ్ పాయిజన్ కారణంగా గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని, ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యాతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఓ ఆనంద్‌ను కలిసిన పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం.సునీల్ మాట్లాడుతూ జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు భోజన ఏర్పాట్లలో పరిశుభ్రత పాటించకపోవడం కారణంగా ఫుడ్ పాయిజన్ కావడంతో పలువురు విద్యార్థులు ఆసుపత్రిపాలు అయ్యారన్నారు. ఈ వ్యవహారంపై అధికారులు నామమాత్రంగా విచారణ చేపట్టి చేతులు దులిపేసుకున్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి విద్యార్థిని విద్యార్థుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పిడిఎస్‌యు అధ్యర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారం కొచ్చి సంవత్సరం పైనఅవుతున్న గురుకుల పాఠశాల సమస్యలు పరిచకపోవడం శోచనీయమన్నారు. గురుకుల పాఠశాల సమస్యలు పరిచకపోవడం దారుణమని, వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్కే షారుక్. పి డి ఎస్ యు సిటీ అధ్యక్ష కార్యదర్శులు. కె ఆశిర్. ఎస్కే మస్తాన్. సభ్యులు నవీన్. హర్ష హుస్సేన్ పాల్గొన్నారు.

అక్రమాలను అరికట్టడానికే స్మార్ట్ కార్డులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: రేషన్ దుకాణాలలో అక్రమాలను అరికట్టడానికే ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ఉచితంగా అందజేస్తుందని తహశీల్దార్ నయి మహమ్మద్ తెలిపారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెం లో సోమవారం స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కార్డుదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమంతో పాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో స్మార్ట్ కార్డులు ఉచితంగా అందజేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్, టిడిపి నాయకులు వలేటి నరసింహం, వలేటి మధుసూదన్ రావు, కాకుమాను ఆంజనేయులు, ఆంజనేయులు, గుత్తా మహేశ్వర రావు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డు అందజేస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : వినాయక చవితి పండగ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, 'కాలుష్య రహిత సింహపురి' గోడపత్రికను కలెక్టర్ ఓ.ఆనంద ఆవిష్కరించారు. సోమవారం తిక్కన ప్రాంగణంలో ఈ వాల్‌పోస్టర్ ఆవిష్కరించి ప్రతేడాదిలానే ఈ సంవత్సరం ఫత్తేఖాన్ పేట ప్రాంతంలోని రైతు బజార్‌లో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దాదాపుగా 2 వేల ప్రతిమల పంపిణీ నేటి ఉదయం 10 గంటల నుంచి ప్రారంభిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కర్తీక్, డిఆర్‌ఓ హుస్సేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్‌ను కలెక్టర్ ఓ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం రెవెన్యూ శాఖ మంత్రి ఓ ప్రవేట్ హోటల్ లో బస చేశారు.



వినతిపత్రాన్ని స్వీకరిస్తున్న కమిషనర్

ప్రజా సమస్యలపై 6 అర్జీలు

ప్రజాశక్తి-కందుకూరు: పురపాలకసంఘం కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదులు,డయల్ యువర్ కమిషనరు కార్యక్రమాము ద్వారా 6 ఆర్జీలు వచ్చినట్టు మున్సిపల్ కమిషనర్ కె. అనుష తెలిపారు. కార్యక్రమంలో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాలక సంఘము కార్యాలయం కమిషనర్ చాంబర్‌లో జరిగే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: మదర్ ల్యాండ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొవ్వూరులో హెచ్ ఐ వి, ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఓ .ఆర్. డబ్ల్యు సునీతా, పీ.ఇ సుభాషిణి మాట్లాడుతూ హెచ్ ఐ, ఎయిడ్స్ సుఖవ్యాధుల నివారణ గురించి, 2017ఎయిడ్స్ చట్టం గురించి హెల్ప్ లైన్ నెంబర్ 1097 ఉపయోగించి హెచ్ ఐ వి గురించినా సమాచారం తెలుసుకోవచ్చునని తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

కమిషనర్‌తో మాట్లాడుతున్న నాయకులు

అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణాలు, అనుమతులను మించి నిర్మించిన కట్టడాలను గుర్తించి తొలి దశలోనే నిర్మాణాలను అడ్డుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో నిర్వహిం చారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం, ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు. రోడ్లను ఆక్రమిస్తూ వాహనాలకు అడ్డంకిగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను, ఆక్రమణలను తప్పనిసరిగా తొలగించి ట్రాఫిక్ నిర్వహణకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టిడ్కో గృహాలకు సంబంధించి చెల్లించిన మొత్తాలను లబ్ధిదారులకు తిరిగి చెల్లించాలని విజ్ఞాపనలు అందుకున్నామని, అర్హులైన అందరికీ గృహాలను అందించే ందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజినీరింగ్ విభాగం ఎస్ఇ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, సిటీ ప్లానర్ హిమబిందు, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ వాసు బాబు, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన

ప్రజాశక్తి -ఉలవపాడు

మండల పరిధిలోని చాకిచర్ల రైతు సేవా కేంద్రంలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం - ఉద్యాన శాఖ, నెల్లూరు జిల్లా అమ్మా ప్లాంటేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.హెచ్ అను రాధ, ఉద్యాన అధికారి విశాల్ అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈఓ డా రంగనాయకులు పాల్గొని మాట్లాడారు. ఆయిల్ పామ్ మొక్కల ఎంపిక , సాగు విధానం గురించి వివరించారు. అదేవిధంగా మొక్కలు నాటిన దగ్గర నుండి ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు వరకు కంపెనీ నే బాధ్యత తీసుకుంటుందని వివరించారు. అనురాధ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు అమ్మా ప్లాంటేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ వారికి కందుకూరు సబ్ డివిజన్ ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు.

స్మార్ట్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి -ఉలవపాడు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం లాంఛనంగా ప్రారంభించినట్లు తహశీల్దార్ టి. శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలో 31 రేషన్ షాపుల్లో గాను మొత్తం కొత్తవి, పాతవి కలిపి 17,600 కార్డులు ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క రేషన్ షాప్‌నకు ఒక సచివాలయం సిబ్బంది రేషన్ డీలరు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కార్డు లబ్ధిదారుల వేలు ముద్రలు తీసుకొని నూతన స్మార్ట్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు.

ఎంపిడిఒ శ్రీహరిరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-కోవూరు: పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కోవూరు మండల ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్న శ్రీ చిలకల శ్రీహరి రెడ్డిని టిడిపి నాయకులు నాటకరాణి వెంకట్ ఎంపిడిఒ కార్యాలయంలో సన్మానించారు.. కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు

మట్టి వినాయక ప్రతిమలను వాడండి

ప్రజాశక్తి-కావలి : వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తోట.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి ఏడాది గణపతి నవరాత్రులను అత్యంత వైభవంగా జరుపుకునే ప్రజలు వీధి వీధిన కూడళ్లలో అతి భారీ వినాయక విగ్రహాలను, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర హానికర రసాయనాలు కలిపిన విగ్రహాలను పోటాపోటీగా ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో ఐకమత్యం, భిన్నను ఇష్టారాజ్యంగా వాడి శబ్ద కాలుష్యాన్ని కలిగించకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అఖిల రిక్రియేషన్ ద్విగ్విజయానికి ఉత్తమ కమిటీలు చూడాలన్నారు.

ఎంఎల్ఏను కలిసిన సొసైటీ చైర్మన్ రాజశేఖర్

ప్రజాశక్తి-సీతారామపురం

మారంరెడ్డిపల్లె సొసైటీ చైర్మన్‌గా సోమశేఖరయాదవ్ రాజశేఖర్ నియమితులు అవ్వడం అందరికి తెలిసిన విషయమే. తాను నియమితులైనప్పటి నుండి ఉదయగిరి ఎంఎల్ఏ కాకర్ల సురేష్ విదేశాలలో ఉండటంతో ఆయనను కలవడం కుదరకపోవడంతో సోమవారం ఎంఎల్ఏను కలిసి తనకి పదవి రావడానికి అన్ని విధాలుగా సహకరించిన కూటమి ప్రభుత్వానికి, ఎంఎల్ఏకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మారంరెడ్డిపల్లి సొసైటీ ఆఫీసుకు కనీస వసతులు లేకపోవడంతో తాను కొత్తగా సొసైటీ భవన నిర్మాణం, సిబ్బంది వేతనాలు మంజూరు చేయవలసిందిగా కోరారని అభ్యర్థించారు. ఆయన వెంటనే స్పందించి భవన నిర్మాణానికి ఎమ్యుచటి వేతనాలు మంజూరు చేశారు. మంజూరు చేయడం వల్ల మండల టిడిపి నాయకులు జనసేన కార్యకర్తలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి కార్యకర్తలు, జనసేన నాయకుడు కంచ రావు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకులు పూర్తి చేయండి..

ప్రజాశక్తి-ఉత్తుకూరు అర్బన్ : జల జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరైన రెండు వాటర్ ట్యాంకుల పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని వాటిని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకుని రావాలని మండలంలోని మురగళ్ల గ్రామ ప్రజలు టి.అశోక్, పి.కుమార్ తదితర గ్రామస్తులు సోమవారం ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లి ఎఒ రఘురామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తమ గ్రామానికి గత వైసిపి ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రెండు నీటి నిల్వ ట్యాంకులను మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం వాటి నిర్మాణాలు పూర్తికాక వాటి నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయన్నారు. ఈ రెండు ట్యాంకులకు గతంలో సుమారు రూ.1.30 కోట్లు నిధులు మంజూరు చేసినట్లుగా తెలిపారన్నారు. ఈ నిర్మాణాలు పూర్తయితే గ్రామంలో అందరికీ సురక్షిత మంచినీరు లభిస్తుందని తెలిపారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్తుల సౌలభ్యం మేరకు తమ గ్రామానికి మంజూరైన ట్యాంకుల నిర్మాణాలు, అదే విధంగా నూతన పైప్‌లైన్ నిర్మాణాలను పూర్తి చేయించాలని కోరారు.

పట్టాలు రద్దు చేయాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాలెం గ్రామ మజరాలో ఉన్న మంద బైలు భూమికి పట్టాలు ఇవ్వరాదని, ఆ పట్టాలను వెంటనే రద్దు చేయాలంటూ తహశీల్దార్ ప్రమీలకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్లో మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు కుంకు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంద బైలు భూమి గ్రామస్తులు అందరికీ సంబంధించిందని, ఇలాంటి భూములను పట్టాలు ఎలా ఇస్తారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత పూసాల భాస్కర్ రెడ్డి, గంట అశోక్, మారు బోయిన నారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ సురేష్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కలిగిరి : కుడుములదిన్నె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా భాసం నరసింహనాయుడు నూతనంగా ఎంపికయ్యారు. ఆ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన ఎంఎల్ఏ కాకర్ల సురేష్ కృతజ్ఞతలు తెలిపేందుకు సోమవారం వింజమూరులోని ఉదయగిరి ప్రధాన పార్టీ కార్యాలయానికి చేరుకొని ఎంఎల్ఏకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనవెంట సొసైటీ డైరెక్టర్లు ఎంపికైన డబ్బుగుంట మాలకొండయ్య (బుజ్జయ్య), మార్తల మాలకొండా రెడ్డి, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

జలాశయంలో నిమజ్జనం చేయరాదు..

ప్రజాశక్తి-ఉదయగిరి : గండిపాలెం జలాశయంలో ప్రస్తుతం నీటిమట్టం అడుగంటుతున్న వినాయకుని విగ్రహాలను ఎవరు కూడా జలాశయంలో నిమజ్జనం చేయరాదని ఇరిగేషన్ ఇన్‌ఛార్జ్ డిఇఇ చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరూ సహకరించి జలాశయంలో కాకుండా వేరే చోట నిమజ్జనం చేసుకోవాలని కోరారు.

వికలాంగులకు పింఛన్ అందజేస్తాం..

ప్రజాశక్తి-సీతారామపురం : వికలాంగులు ఎలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని సెప్టెంబర్ నెల కూడా వారికి పెన్షన్ అందుతుందని ఎంపిడిఒ సాయిప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని 14 పంచాయతీలలో సుమారు 96 వికలాంగుల పెన్షన్లు తొలగించినట్లు వాటికి గల కారణాలను ఆయన వివరిస్తూ సదరన్‌లో వీరు సరైన సర్టిఫికెట్లు పొందడంలో పోవడం అలాంటి ఇబ్బందులు గురికావల్సి వచ్చిందన్నారు. వికలాంగులు సర్టిఫికెట్లు విచారణ చేసిన తదనంతరం వారికి ప్రభుత్వం పెన్షన్ అందుతాయని ఈనెల కూడా వారికి పెన్షన్ ఇవ్వ దానికి ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వికలాంగులు 100శాతం కలిగిన వారికి తామే వారి ఇంటి వద్దకు వెళ్లి తగు విచారణ చేపడతామని వీరు తమ ఆఫీసుకు రావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వారికి తగినంత పెన్షన్ అందుతుందని తెలిపారు.

సజ్జ వంగడం పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంపసముద్రంలో ఎ.బి.వి.-04 సజ్జ రకంపై క్షేత్ర దినోత్సవం నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు, భవిష్యత్ తరాల ఆరోగ్యానికి బలమైన ఆహార వనరులని, ఎ.బి.వి.-04 సజ్జ రకం తక్కువ కాలంలో అధిక దిగుబడి ఇస్తూ, వెర్రికంకి తెగులు, బెట్టను, అగ్గి తెగులును, గింజ కాటుక వంటి ముఖ్య తెగుళ్లను తట్టుకుంటుందని, ఇది రైతులకు ఆదాయవనరు, వినియోగదారులకు పోషకాహార వరంగా ప్రయోజనకరమైన రకమన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ కె. కిరణ్ కుమార్ రెడ్డి, ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకుల జి.లక్ష్మీమాధవి, మండల వ్యవసాయ అధికారి ఎస్.కవిత, దుత్తలూరు మండల వ్యవసాయ అధికారి సి.హెచ్. మదన్ మోహన్ మాట్లాడారు. అనంతరం ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శైలజ కుమారి, ఉదయగిరి మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ పాల్గొన్నారు.

రసాయన ఎరువులు వాడొద్దు..

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు, తోటకూరలను ఎంపిడిఒ కార్యాలయంలో సిబ్బందికి అమ్మారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయాలు, ఆకుకూరలు తినడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం నవ్య, వెలుగు సిబ్బంది ఉద్యోగులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకు కూరలను, కూరగాయలను ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకు వచ్చి అమ్మడం జరుగుతుందన్నారు. రసాయన ఎరువుల ద్వారా పండించిన మార్కెట్లో కొనుగోలు చేసిన కూరగాయల కంటే సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయాలు రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుతాయన్నారు.

తొలగించిన పింఛన్లను మంజూరు చేయాలి

ప్రజాశక్తి-కావలి : తొలగించిన వికలాంగులకు పింఛన్ వెంటనే మంజూరు చేయాలని సోమవారం కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణకు బిసి ఐక్య భవన్ రాష్ట్ర కమిటీ వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించడం జరుగుతోంది. 2019 నుండి 24 వరకు జగన్ ప్రభుత్వంలో ఇచ్చిన వాటికే వెరిఫికేషన్ చేసి మినహాయించి 2008 నుండి 2019 లోపు ఉన్న పెన్షన్లను అలాగే పునరుద్ధరించాలని కోరుకుంటున్నామన్నారు. దానిపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రద్దయిన పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు ఉదయ్ గోవింద్, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, కార్యదర్శి దాసరి వెంకటేశ్వర్లు, భారీ సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నూతన హంగులు

ప్రజాశక్తి-ఉదయగిరి : సెప్టెంబర్ 2న మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మండల పరిధిలోని వైఎస్ఆర్ విగ్రహాలకు నూతన రంగులను వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ గూడా రాజగోపాల్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన తన సొంత నిధులతో మండలంలోని వైఎస్ఆర్ విగ్రహాలకు నూతన రంగులు వేసేందుకు కార్యాచరణ ప్రకారం సిద్ధం చేశారన్నారు. అందులో భాగంగా సోమవారం జయయ్యపల్లి, దేకురపల్లి వైఎస్ఆర్ విగ్రహాలకు నూతనంగా రంగులు వేసే కార్యక్రమ పనులు చేపట్టారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో ప్రభుత్వ స్థలాలలో నివాసముంటున్న పేదలకు ప్రభుత్వ జిఒ 30 ప్రకారం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణకు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు మాట్లాడుతూ కావలి పట్టణంలో అనేక ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలలో వందలాది కుటుంబాల పేదలు నివాసాలు ఉంటున్నారన్నారు. వీరందరూ 30 నుండి 35 సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్నారని, వీరి నివాసం ఉంటున్న కొన్ని ప్రాంతాలలో సక్రమంగా వసతులు లేవన్నారు. త్రాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నడిచేందుకు రోడ్లు కూడా లేవని అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ, పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 30ప్రకారం నివాసం ఉంటున్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేకుండా బాధగా ఇళ్లలో ఉండి ఇబ్బందులు పడుతున్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. పేదలు ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న ఆ స్థలానికి పట్టాలు ఇవ్వాలని అడుగుతుంటే ఇవ్వకుండా పరిశ్రమలకు మాత్రం వేల ఎకరాలను ప్రభుత్వం కట్టబెడుతుందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిందని ఆ హామీలను ఇంకా చాలా అమలు చేయాల్సి ఉన్నదని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ సన్నీవంశీకృష్ణ

ప్రభుత్వం చిత్తశుద్ధితో పేదలకు ఇళ్ల పట్టాలు ఇళ్లస్థలాలు ఇవ్వాలని అలా ఇవ్వని పక్షంలో దశల వారి పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ప్రజలు చేసే పోరాటాలకు సిపిఎం ఎప్పుడూ అండగా ఉంటుందని సమస్యలు పరిష్కారం కొరకు ప్రజలు ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఆగిపోయి ఉన్న జగనన్న ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి అర్హులైన వారందరికీ ఇళ్లు ఇవ్వాలనికోరారు. టిడ్కో అపార్ట్మెంట్ ఇళ్లు కూడా ఇంకా కొంతమందికి ఇవ్వాల్సి ఉందని, అక్కడి వసతులు కూడా సక్రమంగా లేక నివాసముంటున్న వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలని, బుడంగుని గిరిజన సంఘం పేదలకు మున్సిపాలిటీ పరిధిని సరిపడా సంఘం కోరారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, మేద వెంకటేశ్వర్లు, జి మధుసూదన్ రావు, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్. వెంకయ్య, నాయకులు ఎం.రమణయ్య, యాక్సిరి లక్ష్మయ్య, మహిళా నాయకులు ఎం.శైలజ, చేవూరు సుశీల, ఎస్.కె షాహీరా, వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లు తొలగించాలని ర్యాలీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్మార్ట్ మీటర్లు తొలగించాలంటూ స్థానిక దర్గా నుంచి సబ్ స్టేషన్ వరకు సిపిఎం నాయకులు అందరూ కలిసి పురవీధులలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తదుపరి విద్యుత్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం రాష్ట్ర కౌలు రైతుసంఘం నాయకులు లక్ష్మీపతి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఎన్నికల సమయంలో స్మార్ట్ మీటర్లను బిగించుకోవద్దని, వాటిని రోడ్లపైకి తీసుకువచ్చి పగలగొట్టండి అని ప్రజలకు హితబోధ చేసిన నాయకులు, ఈరోజు అధికారంలో వచ్చిన తర్వాత అదే స్మార్ట్ మీటర్లను గృహాలకు సైతం ఏర్పాటు చేయటం ఏమిటని, విమర్శించారు. గతంలో వాడిన కరెంటుకు సర్‌ఛార్జీల పేరుతో ప్రజలపై పెను భారాన్ని మోపుతున్నారని, ట్రూ అప్ ఛార్జీలు ఇంధన ఛార్జీల వసూల పేరుతో ప్రజలను నానా అవస్థలకు గురి చేస్తున్నారని, వెంటనే గృహాలకు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను తొలగించాలని వ్యాఖ్యానించారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరోలా ఉందని, స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రభుత్వము తీరును ఎండగడతామని తెలియజేశారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి నిస్సార్ అహ్మద్, మండల రైతుసంఘం నాయకులు దిలియాద్, మాజీ సిపిఎం మండల కార్యదర్శి అస్లాం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య

'ఉపాధి'కి బడ్జెట్లో నిధులను పెంచాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఉపాధి హామీ పనులకు బడ్జెట్‌లో నిధులను పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, మంగళ పుల్లయ్య పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వ్యకాసం నెల్లూరు రూరల్ మండల 4వ మహాసభను పొట్టేపాలెం గ్రామంలో వన్నం రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో పీడిత ప్రజల నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని జిల్లాలో స్థాపించారని తెలిపారు. నేడు ఈ సంఘం 1 కోటి 80 లక్షల సభ్యత్వంతో ప్రముఖ స్థానంలో ఉందన్నారు. వ్యవసాయంలో అనేక మార్పులు వచ్చాయని, వ్యవసాయ కార్మికులకు పనిదినాలు తగ్గిపోయాయని, దాంతో భవన నిర్మాణ కార్మిక పనులకు వెళుతున్నారని, ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఉపాధి హామీ పనులకు బడ్జెట్లో రూ.2లక్షల కోట్ల నిధులను కేటాయించాల్సి ఉంటే, కేవలం రూ.83వేలకోట్లు మాత్రమే కేటాయించారని దుయ్యబట్టారు. దాంతో పనులు లేక గ్రామాల నుంచి వలసలు పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. వెంటనే ఉపాధి హామీ పనులకు బడ్జెట్లో నిధులను పెంచి వ్యవసాయ కార్మికులకు 200 పని దినాలు కల్పించి రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 28వ తేదీ విద్యుత్ పోరాట అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని, అక్టోబర్ 5వ తేదీ యల్లాయపాళెంలో జరుగుతున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభ అనంతరం 11మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీపతి వెంకయ్య, పాదర్తి మస్తానయ్యలను, కమిటీ సభ్యులుగా ముత్యాల నాగయ్య, భూలోకం సుధాకర్, అచ్చి అనంతయ్య, పోలేపల్లి పెంచలయ్య, పోలయ్య, మరిమేసి కామాక్షయ్య, బిరుదోలు వేణు, గుంటి నాగరాజు, మబ్బు పుల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిఐటియు నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్, రైతు సంఘం నాయకులు పూడిపర్తి జనార్ధన్, కౌలు రైతు సంఘం నాయకులు ఎడవల్లి రమణయ్య, విరువూరి వెంకటరమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వన్నం రామచంద్రయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, దువ్వూరు వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ

కావలిలో..

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రవ్యాప్తంగా పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు జీవనాధారంగా నిలిచే రేషన్ కార్డు పేదల జీవితానికి సంజీవని వంటి దని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణం 6వ వార్డులోని కొనదిన్నె గిరిజన కాలనీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. పలు ఇళ్లకు వెళ్లి కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ, తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్, సిఎస్ డిటి విజయమ్మ, ఎఎస్ఒ రవి, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరి శ్రీ నివాసులు, యేగూరి చంద్రశేఖర్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని దాసరిపల్లె గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మండల కన్వీనర్ బయన్న మాజీ సర్పంచ్ సయ్యద్ జమ్రూద్ జాఫర్ మొహద్దీన్ సోమవారం పంపిణీ చేశారు. మండలంలోని 17 పంచాయతీలోని సచివాలయాల సిబ్బంది రేషన్ డీలర్లు ఇంటింటికి వచ్చి ఈ స్మార్ట్ కార్డులు అందజేస్తారని తెలిపారు. క్యూఆర్ కోడ్ కార్డుతో ఎక్కడి నుండైనా రేషన్ తీసుకునే సౌకర్యం లబ్ధిదారులకు కలుగుతుందన్నారు. నాయకులు బొజ్జ శ్రీనివాసులు, విఆర్ఒ బిల్లుపాటి వెంకటేశ్వర్లు, డీలర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలో కొత్త రేషన్ స్మార్ట్ కార్డులు సోమవారం నుండి ప్రజలకు పంపిణీ చేయడం ప్రారంభమైంది. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా, టిడిపి నాయకులు కైపు. వెంకటరమణారెడ్డి, రెవిన్యూ అధికారి మస్తాన్ వలీ, విఆర్ఒలు క్రిష్ణా, రాఘవులు రేషన్ షాప్ డీలర్ షేరజ్ అలీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో క్యూఆర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను మండల తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్, ఎఎంసి చైర్మన్ జనార్ధన్ నాయుడు పంపిణీని ప్రారంభించారు. మండల టిడిపి కన్వీనర్ గంగాధర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి భీమవరం సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, మాజీ కన్వీనర్ నారాయణ, బిసిసెల్ అధ్యక్షులు నాగేశ్వర రావు, యలగాల వెంకటేశ్వర్లు, నాయకులు అరికట్ల పుల్లయ్య నాయుడు, మాలపాటి వెంకటేశ్వర్లు, చిన్నా జనసేన, మహిళా పోలీస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కూటమి సర్కార్ రేషన్ కార్డు స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసే మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అన్నారు. సోమవారం ఆత్మకూరు పురపాలక పరిధిలో ఆర్‌డిఒ బి.పావని, తహశీల్దార్, నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాలతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, గౌస్ బాషా, పడమేకల పెంచలయ్య, వేణు, నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కొప్పోలు చిన్నపరెడ్డి, చిన్న అబ్బయ్య, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : ఉదయగిరి ఎంఎల్ఏ కాకర్ల సురేష్ సూచనల మేరకు కలిగిరి బిట్-2 పరిధిలోని కొప్పోలువారిపాలెంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, తహశీల్దార్ గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ చీమల తాతయ్య, ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, యాలకర్ల సతీష్, కొప్పోలు కొండలరావు, విఆర్ఒ చిన్న రాజ్యం, విఎఎ నిఖిత, డిజిటల్ అసిస్టెంట్ ఉదయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని కనియంపాడు ఎస్‌సి కాలనీలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను తహశీల్దార్ హేమంత్‌కుమార్, ఎంపిడిఒ గోపి శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు మండల టీడీపీ నాయకులు మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జడ్పిటిసి నాగేంద్ర, సింగిల్ విండో చైర్మన్ గోపి, వైస్ ఎంపిపి మధు, రెవెన్యూ అధికారులు, టిడిపి నాయకులు పొద మాధవ, పోక మహేష్, నాగిరెడ్డి, బాల గురువారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో సిఎస్‌డిటి మల్లికార్జున, ఆర్ఐ శాంతి ప్రియ, 17వ వార్డు కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, టిడిపి అర్బన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, విఆర్ఒలు, డీలర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : ప్రభుత్వం పాత రేషన్ కార్డులను రద్దు చేస్తూ వాటి ప్లేస్‌లో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయాలని ఉద్దేశంతో సోమవారం మండలంలోని అన్ని పంచాయితీలో స్మార్ట్ రేషన్ కార్డులను రేషన్ దారులు ఆర్.ఐ. ప్రియాంక పంపిణీ చేశారు. కార్యక్రమంలో విఆర్ఒలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారాంపురం : మండలం పరిధిలోని సోమవారం సీతారాంపురం బిట్ వన్‌లో స్థానిక తహశీల్దారు పాజియా, ఎంపిడిఒ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాల ఉద్యోగులు, రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరు మండల కేంద్రంలో క్యూఆర్ కోడ్‌తో అనుసంధానించిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఉదయగిరి ఎంఎల్ఏ కాకర్ల సురేష్.ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు-1 రేషన్ దుకాణం పరిధిలో మాజీ ఎంఎల్ఏ కంభం విజయరామిరెడ్డి జనసేన పిఒసి కొట్టే వెంకటేశ్వర్లు రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు శ్రీకూర్తి రవీంద్రబాబు, సర్పంచ్ యనమల సుబ్బమ్మ, మాజీ జెడ్‌పిటిసిలు పాముల సుబ్బరాయుడు, చిదర్ల మల్లికార్జున, టిడిపి సీనియర్ నాయకులు లింగాల నాగిరెడ్డి కాకర్ల మధుసూదన్ రెడ్డి, చుండి హరిగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చైర్మన్ పూనూరు భాస్కర్ రెడ్డి సోమవారం అన్నవరం గ్రామంలో ప్రారంభించారు. కార్యక్రమంలో విఆర్ఒ గిరిధర్ రెడ్డి, అన్నవరం గ్రామ పార్టీ అధ్యక్షులు వింత చైతన్య కుమార్ రెడ్డి, బూత్ ఇన్‌చార్జులు వేమిరెడ్డి మాలకొండారెడ్డి, ఇంకొల్లు శివకోటయ్య, జ్యోతి వెంకటరావు, ముచాల మధుసూదన్ రెడ్డి, గంధం ప్రమోద్ డీలర్ గంధం ప్రమోద్, గుడిమెట్ల మాధవరావు, వెల్పుల మాలకొండయ్య, ధనరాశి మనోజ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : నూతనంగా రేషన్‌దారులకు స్మార్ట్ కార్డులు సోమవారం తహశీల్దార్ కె.స్ఫూర్తిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర్ నాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మహిళా సంక్షేమం కోసం చర్యలు

ప్రజాశక్తి-కోవూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై ఆనందహేళి వెల్లి విరిసింది. కోవూరులోని తహశీల్దారు కార్యాలయ ఆవరణలో దాదాపు 5వేల మంది మహిళామణుల సమక్షంలో సోమవారం జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభ ఆద్యంతం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎంఎల్ఏ ప్రశాంతి రెడ్డి దంపతులు హాజరుకాగా మహిళలు వారికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిఎం చంద్రబాబు పాలనలో జరిగిన లబ్ధిని వివరిస్తూ మహిళలు ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను ఎంపి వేమిరెడ్డి, ఎంఎల్ఏ ప్రశాంతిరెడ్డి ఘనంగా సత్కరించారు. టిడిపి నాయకురాలు, మాజీ ఎంపిపి యాకసిరి వెంకటరమణమ్మ, పారిశుధ్య కార్మికురాలు బండి విజయలక్ష్మి, సంఘ సేవకురాలు కె.సుభద్రమ్మ, సంఘమిత్ర పొదుపు సంఘ అధ్యక్షురాలు సిహెచ్ రమ్య, డిఎస్‌సిలో 4 జాబ్స్ సాధించిన దాసరి ద్వివర్ణ లక్ష్మి, ఆశా వర్కర్ దార్ల కామేశ్వరమ్మ, సన్మానం అందుకున్నారు.

మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంటను మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్‌ను ఏర్పాటు చేశామని ఎంఎల్ఏ దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామంలో నాగులవరం పి,ఎ,సి,ఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడిన నాగులవరం, పిఎసిఎస్ ప్రెసిడెంట్‌గా చిలకపాటి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లుగా లక్కాకుల మాధవరావు, వాయిల సుధాతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బిట్రగుంటకు పూర్వవైభవం తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, సిపిఎం సీనియర్ నాయకులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ సహకార సంఘం వ్యవస్థను 1904లో ఢిల్లీలో ఏర్పాటు చేశారని, అది క్రమేన గ్రామాల వరకు వచ్చేసిందని తెలిపారు. బోగోలు మండలంలో ఎక్కువ వరి పండుతుందని, వచ్చే పంటకు యూరియా, రైతులకు లోన్లు, నీళ్ల ఇబ్బంది ఉంటుందని తెలిపారు. ఇప్పుడు ఎన్నుకోబడ్డ సహకార సంఘ సభ్యులకు ముగ్గురిపైన ఈ బాధ్యతలు ఉంటాయని ఎంఎల్ఏ కావ్య కష్ణారెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, కావలి కాలువ డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, సీనియర్ నాయకులు ఎల్ సుధీర్ బాబు, యన్న బత్తిన వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, మహిళా నాయకురాలు అరుణమ్మ, యువత నాయకులు ఆది, గోచిపాతల సంజయ్, సుభాని, ఫిలిప్, ఎల్, కిషోర్, శ్రీధర్, అశోక్, అహ్మద్ భాషా, రఫీ, శ్యామ్, బిజెపి జిల్లా నాయకులు ఎన్, శ్రీనివాసులు, కుట్టుబోయిన బ్రహ్మానందం, అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ ఎఎంసి డైరెక్టర్ దేవరాల సుబ్రహ్మణ్యం, తహశీల్దారు, ఎంపిడిఒ, ఎలక్ట్రికల్ ఎఇ, టిడిపి సీనియర్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ కృష్ణారెడ్డి

ఉదయగిరి జిల్లా చేయాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి జిల్లా ఏర్పాటు చేయాలంటూ ఎంఆర్‌పిఎస్ నేతలు తహశీల్దార్ ఎల్.రామ్మోహన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి ఉదయగిరి 120 కిలోమీటర్లు ఉందని నెల్లూరు ప్రకాశం కడప జిల్లాల సరిహద్దుగా ఉండడంతో అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లాల ఏర్పాటు హద్దులు సంబంధించిన మంత్రుల ఉప సంఘానికి ఉదయగిరి జిల్లా ఏర్పాటుకు సంబంధిత వివరాలతో అందజేశామన్నారు. మెట్ట ప్రాంతంగా అనాదిగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంత ప్రజల కోసం ఈ వినతిని అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బకీర్ జాషువా, జిల్లా నాయకులు బెజవాడ బాల గురవయ్య, ఇత్తడి రమణయ్య, పెంచలయ్య, సురేష్, కిరణ్, అజయ్, పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మండలం లోని గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అండ్ ఇన్ఫోసిమెంట్, వ్యవసాయ శాఖ వారి సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులు, స్టాక్ నిలువలు సరిగా లేని 44.186 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వను తాత్కాలికంగా స్టాఫ్ సేల్ (నిలుపుదల) చేసినట్లు తనిఖీ అధికారి తహశీల్దార్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నెల్లూరు జి.ఎస్. కృష్ణప్రసాద్, ఇంటర్నల్ స్కాడ్ అధికారి, ఎడిఎ ఉదయగిరి జి.లక్ష్మీ మాధవి తెలియజేశారు. స్టాక్ చేసిన ఈ ఎరువులు ఖరీదు రూ.12,14,946 ఉన్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కిషోర్ బాబు ఉన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. యూరియా లభ్యతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి అనిత మాట్లాడుతూ యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శ్రీవాణి పాల్గొన్నారు.

'ఉల్లాస్-2'పై శిక్షణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక వెలుగు కార్యాల యంలో ఎంపిడిఒ పి.ప్రసన్న కుమార్ అధ్యక్షతన వెలుగు ఎపిఎం పి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఉల్లాస్-2 కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని పొదుపు మహిళలకు సేవలు అందిస్తున్న విఒఎలు, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఒ మాట్లాడుతూ నిరక్షరాసులను అక్షరాస్యులుగా మార్చేందుకు గాను, యుద్ధ ప్రాతిపదికన మన జిల్లా కలెక్టర్ అక్షరాంధ్ర పేరుతో శ్రీకారం చుట్టారని, మండలంలో సుమారు 2వేల మందికి పైగా నిరక్షరాసులు ఉన్నారని వారందరినీ అక్షరాస్యులుగా మార్చేందుకుగాను బృహత్తర కార్యక్రమంలో ఒక ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించాలని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంఇఒలు జ్యోతి, సాయిప్రసాద్, ఎపిఒ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, NELLORE
O.S.NO. 264 /2020

Chittiprolu Saibabu - Plaintiff
Vs
Miriyala Pardhasaradhi - Defendant

Notice to Defendant

Miriyala Pardhasaradhi,
S/o **Kannnaiah Gopal,**
Hindu, Aged about 57 years
Residing at Flat No-26, 3 rd Floor
Santhi Apartment, Dargamitta, Nellore

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే04-09-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.బి.సుధాకర్ రావు, B.Sc., B.L.,
డి.ఎస్.వి.రామకృష్ణ, B.Com., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

CHANGE OF NAME

I, SHAIK VAHIDA (Old name), Resident at D.No.12-642, Agnipeta, Santhapet, Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

SHAIK VAHEEDA
(New Name)
W/o. **SHAIK MAGBUL**

In the Court of the Principal District Judge : Nellore
E.P.No. 240 / 2019
O.S.No. 212 / 2013

V.Sesha Srinivasa Rao - D.H.R
Vs
Devarapalli Srivani - J.D.R

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జెడిఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే11-9-2025** దిన **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore Districr registration Kavali Sub-Registration, Bologu Mandal Viswarnatharao Pet (VNR Peta) Grama Panchayathi (Rama Swamy Palem) Kovurupalli Mazara Bitragunta Village an extent of 34 Ankanams where in 20 ankanams of R.C.C. Building Baring assessment No.1198 **boundarys: East :** Site of Bila Devadanam, **South:** Site and house of Devarapalli Lakshmamma, **West:** Street, **North:** Site of Pallam Reddy Janardhan Reddy, With all easement rights.

DHR Value Rs.20,55,879/-
Amina Value Rs.25,00,000/-
SRO Market Value Rs.24,81,120/-

పి.సూర్యనారాయణ, బి.కాం., బి.ఎల్.,
డిక్రీహోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **70979 75342**

In The Court of The Principal Senior Civil Judge : Nellore
I.P.No. 65 / 2024

Shaik Sajid - Petitoner
Vs
1. M.Vijay
2. V.Sarath Kumar
3. Alluri Subramanyam
4. R.Srinivasa Rao
5. Y.Rakesh Yadav
6. Y.Suresh Yadav
7. Ismail Khan - Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Shaik Sajid** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 65/2024** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్‌లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 17-9-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఎన్.వెంకయ్య, B.L.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.